The First Telugu Bi weekly in Andhra Desa. The only Telugu Newspaper for H E H The Nizams Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

103365

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDENSDAY 4-1-33

ఒకవారము గడువులోగా ప్రతిక రానివారు తెలిపిన పంపబడును

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ పుష్య శు॥ ౯ బుధవారము ౨-౪-౧౩౪౨ ఫ॥ { సంచిక ౬౭

మంథెన్న తమ్మె చెరువుకట్ట

శాసనము

ఈ శాసనము (౭౦) (౮౦) సంవత్సరముల క్రిందట ఈ ప్రదేశమందు పాతిపెట్టి కొందరు చెప్పుచున్నారు. (౪) ఫూట్ల పొడవును (౧) ఫూట్ల వెడల్పును గలుగు శిలాభాగములయందు మొదట గణపతియు రెండవదిశకు సూర్యచంద్రులును మూడవదిశకు గోవును నాల్గవదిశకు సరిగా తెలియవచ్చుటలేదు. శిల నాల్గుగాకరములై కృష్ణవర్ణము గలది. కొంత అక్షరభాగముతో గూడి భూమిలో పూడ్చబడిన కేవల శిలాభాగము వీరు(?) యాయుధమునకు ఎట్టిదైనదో ఆభాగము ప్రదేశముననున్నదో ఎవ్వరెరుంగుదురు. శాసన లిపి బాలబోధ (నాగరి) భాష సంస్కృతము క్లిష్టపద ప్రయోగములును హ్రస్వదోషములు పెక్కులు గలవు. గండి వేసిలి పల్లె కోల ఇంట ఇత్యాది తెనుగు పదములను ప్రాపదికములుగా వాడబడియున్నవి. శైలి ప్రౌఢముగా గనుపడును. ప్రథమ ద్వితీయ భాగములు శ్లోకరచనతోను తృతీయ చతుర్థ భాగములు వచనరచనతో నున్నవి. నైఋతికోణమున రెండవదిశల మొదము కొంత శిలాభాగము ఎగిరిపోయినందున కొన్ని అక్షరములు పగులులను పోల్చుటకు వీలులేని స్థితియందున్నవి. శ్లోకభాగము పెక్కువ వర్ణనాంశముతో నిండియున్నవి. అక్షరములు సరిగా బోధపడుటలేదు. ఈ ఎ, ఖ, చ, ద ధ ఫ హా, ఈ అక్షరములు నాడుకలో లేని నూతన స్వరూపములతో నున్నవి. ఇందు చరిత్ర భాగము పెక్కువగా లేదు. అల్లాఉద్దీను(?) యొక్కయు. మల్లికార్జున సూరి యొక్కయు కేశవ సూరియొక్కయు కాకతీయ రుద్రదేవ మహారాజు యొక్కయు దానములు మాత్రమే చెప్పబడియున్నవి. ఈ దానముల కర్తలెవరో మల్లికార్జున సూరియే కారకుడని చెప్పనొప్పును. ఈ మల్లికార్జున సూరి కాకతీయ గణపతిదేవ మహారాజు కాలమునందే గాక అంతకంటె పైకాలమునందున్న కాకతీయ రుద్రదేవ మహారాజు కాలమున గూడ మహోన్నతాధికారమునందున్నట్లు రుద్రదేవ మహారాజ దాన ప్రసంగములో మల్లికార్జున ఉపద్రష్టా అను వాక్యమువలన తెలియుచున్నది. మరియు, కృష్ణనాయక సనాథయా యని మంత్రికూట దానము జేయబడియుండుటచే ఈ మహోన్నతాధికారము వీరివంశక్రమాగతముగా వచ్చుచున్నదాయని యూహ బొడముచున్నది. కాకతీయ రుద్రదేవ మహారాజుచే స్వయముగా నిర్మింపబడిన హనుమకొండ సహస్రస్తంభ దేవాలయములోని శాసనకాలము, శా. శ. ౧౦౮౪ మల్లికార్జున సూరిచే గణపతి మహారాజు సామంతీయుగా పొందిన ఈ శాసన కాలము శా. శ. (౧౧౮౦) ఈ యిద్దరు రాజుల శాసనకాలము నకు (౯౬) సంవత్సరముల వ్యత్యాసము గలదు. గణపతిదేవ మహారాజు సింహాసనమునకు వచ్చిన సంవత్సరము గూడ శా. శ. (౧౧౨౨) సంవత్సరము సరిపోవుచున్నది.

శ్రీ మంత్రికూట గోపిజన వృభ్రాయనముః అను శాసనము సాగిరంభించుటచేతను గోపీజన వల్లభదేవ ప్రశంసమునేకసారు లింగ శ్లోకములు చెప్పబడుటచేతను ఈ శాసనము గోపిజనవల్ల దేవాలయము కొరకు నాటవేసినదని స్పష్టపడుచున్నది. ఆదేవాలయము నిర్మాణము గాని గోపిజన వల్లభదేవ ప్రతిష్ఠగాని ఇందు తెల్పమిచే నీశాసన స్థాపనకు పూర్వమే ఈ యాలయ ముండెనని చెప్పవచ్చును. కాని ఈదేవాలయము గానముగా నుండెనో గంగాతీరమందుండెనో స్థలనిర్దేశము జేయుటకు వీలులేదు. అలయము నేల శాసనము కనుపడనందున నుండెనని వేసేదే కాని శాసన స్థాపకుల పుణ్యముననో శాసన పరిశోధకుల పుణ్యముననో పూర్ణముగా కాక కొంతభాగమేనియు చిక్కియుండుట విశేషమే. ఏభాగమునకాభాగమే నూతనము. సందర్భము హృద్యము. ప్రథమ శ్లోకమునందు గస్తవ్యానము జేయుచున్న గిజాఖురి వర్ణనమును రెండవ శ్లోకమునందు కాకతీయ వంశ క్రమాగతముగా వచ్చుచున్న వరాహలాంఛన వర్ణనమును మూడవ శ్లోకమునందు అఖిల గ్రామములకు నలంకారమైన ఆంధ్రనగరమను ఓరుగల్లు వర్ణనమును నాల్గవ శ్లోకమునుండి ప్రథమభాగము కడవరకు అఖిల సామంతుల యభిమాన శిరోతరంగరంగిత పదాబ్జుడును పరమోత్సవేంద్ర గణాధిపతికుడును నగు గణపతిదేవ వర్ణింపబడినాడు. రెండవ భాగమందు దక్షిణమునందు నిగమాంతవాచా ప్రవీణులగు మనుష్యులతోడను ప్రాసాదాగ్రములు కల్పించిన కనకకలశములతో రాత్రులందయు సంధ్యాగుణ ప్రభలతో శోభిల్లునదియు నూతి గణములతో మణిమయములతో నవమోక్తిక సముఖలతో నొప్పు మంత్రకూటము కృష్ణనాయక సనాథయై మిగుల భూషింపబడినట్లు మంథెన్న వర్ణింపబడినది. ఈ కృష్ణ నాయకునకు జక్కమాంబయందు మల్లికార్జునుడు జనించెనని చెప్పుల కొరకైయున్న

రవిబెల్లె ప్రకాశించెను. ఈ మల్లికార్జునుడే మనశాసనకర్త. ఈ కువప్రధాన పాత్ర మనకచ్చును. ఇతను కాకతీయగణపతి మహారాజునకు మంత్రియో ప్రధానియో మండలేశ్వరుడో కావలయును. చివరభాగమందు రెండుడు ఇవి విగ్రహములు గలుగుటకు వీలులేదు. ఇతర శాసనముల వలనను చరిత్రల వలనను మల్లికార్జున సూరియొక్కయు అల్లాఉద్దీను యొక్కయు పరిస్థితులను గూర్చి విచారించవలసియున్నది. శాసనకర్త గణపతి అను జన్ముడు గోపాలకవి. ఇంకొకటితో శ్లోకభాగము ముగిసినది. ఈ వాక్యంధముతో సమాప్తము సకలదేశాచార్య కాకతీయ గణపతిదేవ మహారాజానుమతితో చందాయదేశపాలకునకు ధర్మమార్గమునకు అల్లాఉద్దీనుచే గణపతిదేవ మహారాజ పురోహితుడు విద్యావివేక మల్లభట్టోపాధ్యాయుని కొరకు గ్రామము కటాక విద్యాకారముధారాపూర్వకముగా ఇవ్వబడిన శతోత్తర సహస్ర (౧౧౮౦) శకవర్షమందు సిద్ధార్థి సంవత్సర మకరసంక్రాంతి కాలమందు గోదావరీ ప్రదేశమున దక్షిణమునకు పోవుచున్న ప్రదేశము దగ్గర పూర్వమున వినాయకపురమందు గుడి పశ్చిమమున అయ్యగ్రహారము తటాకము ఉత్తరమున పూర్వకాలమున నేటి ఈ ప్రదేశము యొద్దనే మంచవాడ్యపడ కటారు గ్రామముల రచియింపజేసి మంత్రికూటనాటికో వాసుదేవ గ్రామముల స్వామికి బడియు కొరకు పత్తిమీదుబడినది అప్పుడు మహాదేవ కేశవ ప్రశస్తులు వేయబడినవి. శ్రీ మంత్రకూట గోపిజనవల్లభస్వామి కొరకు ఆదాయము దత్తము చేయబడినది నాటిలి మల్లికార్జున సూరి ధర్మము చెప్పబడుచున్నది.

మంత్రకూటబమునందు నీకునామమునకొరకు నాగరమువందు ఏకముగా అంగలూరిమందు వీరినపర్గమును పడి

తటాకము పరిసరమందు యాగశాలక్షేత్రము సహా దత్తము చేయబడినది. కాకతీయ గణపతిదేవమహారాజామాత్యుడు అల్లం ప్రోలరాజుయొక్కయు మల్లికార్జున సూరియొక్కయు దానములు చేయ్యబడిన మూడవభాగము సమాప్తమయినది. వీరుభయులు సమానస్కంధులా? సంబంధులాయను నూహా జనింపకపోదు అయినను ప్రోలనను రాజనియు మల్లికార్జునను సూరియనియు విశేషణములు వాడియుండుటచే మల్లికార్జునునియొక్క గోత్రసూత్రాదికములు తెల్పకున్నను మల్లికార్జునసూరి బ్రాహ్మణేతరుడు కాడని నిశ్చయింపవచ్చును. వీల యున బ్రాహ్మణులను చేయ్యబడినప్పుడే మంత్రసూటనాటి కొనాసిభ్యో బ్రాహ్మణేభ్యః అనియు మరియొకచోట తిర్యగ్వాసిభ్యో బ్రాహ్మణేభ్యః అనియు ముకుళీభావముతో నుంచినాడు కావున సంబంధులనుట పొసంగదు. మరి సమానస్కంధులాయనిన కావచ్చును ఎట్లు! వీరు ఉభయులు వేరువేరు దానములుజేయుటలో గణపతిదేవ మహారాజానుమతిని (ఆజ్ఞను) కోరియున్నందున ఇద్దరు తదాజ్ఞా బద్ధులగుట వాస్తవము మల్లికార్జునసూరి తనశాసనమునందు ప్రోలరాజుయొక్క సుగుణగణములను దానములను వ్రాయించుటయును ప్రోలరాజు తనదేశమందు కళమంత్రిసూటి గోపీజనవల్లభదేవాలయమునకు ఆరామము దత్తముజేయుటయును నుంత్రసూటవాటికా వాసులగు బ్రాహ్మణులకొరకు గ్రామతటాకములు నిర్మించి దానమిచ్చుటయును పరస్పరమైత్రిలేనిచో నట్టికార్యములు పొసంగవు. మల్లికార్జునసూరి మరికొన్ని దానములు వాల్గవభాగము ఉత్తరసంధి గుడిసెలంగరు అని ప్రారంభించుటచే ప్రాచ్యరక్షణ పశ్చిమసీమలను తప్పమాటగ్గలబాన గ్రామమును ఆయుద్వాక్య శిలాభాగమునందే గలవు. అనుముయునందే శివలింగప్రతిష్ఠ చేయబడెను. ఒక బ్రాహ్మణుని పేరిన కోటపల్లినామక గ్రామముమరొకటి దానికి మల్లికార్జునపురమని నామముంచి తటాకము నిర్మించి తిప్పులతటాకములను బ్రాహ్మణస్వోపటుంబ ముకొరకు దానమిచ్చెను మల్లికార్జున పురస్సీమయుల పూర్వమున పోతుగల పిల్లలును పస్చిమమున మరిసంటువాండు ఉత్తరమున పిగడపల్లివాగు అప్పట తన ప్రభువాగు నామాంకితముగా గణపతీశ్వరప్రతిష్ఠయును చేయబడినది. తనకుజ్యాడైన కేశవసూరిపే ... యనప్రతిష్ఠ చేయబడినది

మల్లికార్జున పుత్రుడగు (పౌత్రుడనుచు) కాకతీయ రుద్రదేవమహారాజుకలన గోపాలసూరికి మంత్రసూట దత్తము పరిగ్రహించబడెను. మరియు గిరిపురిఁతటాకము లనిర్మించి ఇష్టుడు గిరీశ్వరుని సూర్యనారాయణుని గ్రహించకల యును శ్రీనృసింహస్వామిని ప్రతిష్ఠించి విశాలగృహములను నిర్మించి (వీరు నోగ్రమూల కాపరులు) అగ్రహారా సులకు బ్రాహ్మణులకొరకు ... ఎల్లపల్లి వీరభట్లు చల్లపల్లి కొమ్మెపల్లి జాగవీడు ... నాగవరం ఉప్పల్లప్రబల్లకి ... గ్రామములయందు యాగశాలనిమిత్తం ... దత్తము చేయబడెను. శ్రీ నృసింహస్వామికొరకు ... ఏకభక్తము సుంబబడిన ... అనాధ ఉపాయ ఆరీకొన్ని ... క్షకములతో నాల్గవభాగము సమాప్తమయినది.

మంగళం

శేషించిన భాగము శాసనములోని మూలభాగమునియు విన్యస్తములగల అక్షరములు ... శిలల పూర్వభాగము ... సంపన్నమునాటి భాగములు గ్రహించవలయును. ఈశాసనము ... బ్రహ్మశ్రీ రామచంద్రశేఖర ... (?). శ్రీ నివాసరావు మున్సిఫ్ బి. ఏ. ఎల్. ఎల్. బి. ... గారు ప్రోత్సాహపర్చియున్నారు.

ఇట్లు
తిరుమలరంగం పాపయ్యశాస్త్రి

బంగారపు ఎగుమతులు తగ్గుట

... గత వత్సరములో ... విలువగల బంగారము ... హిందూ దేశమునుండి విదేశముల కెగుమతి చేయబడెను. ... రూపాయల విలువగల బంగారము ఎగుమతి చేయబడెను.

... బొంబాయిలో ... [illegible]

దక్షిణ ఆఫ్రికాలో బంగారుమానమునకపాయము

యూరపులోను అమెరికాలోను బంగారుకు అంటు మెక్కువైనందున ఆఫ్రికాలోనుండి బంగారమువిశేషముగా ఆయాదేశముల కెగుమతిచేయబడుచున్నది ఆఫ్రికాలో బంగారుగనులున్నను వ్యాపారము తగ్గినందున బంగారుగనుల పనివిల్చివేయుచుండె ఆంగ్లేయుల్లో బంగారమునాణెముల ... ఈ పరిస్థితులకు ... దక్షిణాఫ్రికాసర్కారు బంగారు ఎగుమతులకొరకు నిర్బంధములు చేర్పరచుటకు తీర్మానించినారు ఈనిర్బంధముల చేర్పాటు ... దానియుద్దేశ్యము సఫలమగునో కానోయాని సందేహము. సఫలముకానిచో బంగారు ... ఈపరిస్థితుల మరికొన్ని రాజ్యముల ... హెర్జొగుగారి ప్రభుత్వము ... చేయవచ్చును.

ఓరుగల్లు ప్రశస్తి

(శ్రీ వెం. రా. ల. నా. శర్మగారు)

నే నిటీవల కార్యార్థుడనై వరంగల్లు వెళ్లుటతటస్థించి అక్కడ భాషాభిమానులగు శ్రీయుత పర్చా రంగారావు వకీలుగారి యాతిథ్యమును బడసి గ్రంధస్థమున జరుపుచున్న ఓరుగల్లు పూర్వవైభవాతిశయమును కనులారగాంచు భాగ్యమిప్పటికి గల్గినది నా రాక కిదయే ప్రథమ మగుటచే ఇక్కడ చారిత్రక ప్రదేశములు కొన్నింటిని శతావధానులు శ్రీమాన్ పండిత వెంకట రఘునాచార్యులుగారి సాయమున వివరముగ సందర్శింపనైతిని. హనుమకొండ యందలి అపూర్వ శోభతో విరాజిల్లు వేయిస్తంభముల మంటపము స్వయంభూ దేవాలయమునందీశ్వరుడు ద్వారపాలకుల విగ్రహములు కోటనైవాదనమందున్న శిలాద్వారములు దేవరహిత జీర్ణాలయములు తటాకములు, బురుజులు, శిథిలశాసనములు, వేలు చోట్ల పలువిధముల, చెల్లాచెదరైన హా శిల విగ్రహముల గాంచినచో అనాటి కాకతీ సామ్రాజ్యలక్ష్మి యెంతటి అపూర్వ శిల్పకళా వైభవముతో నెగడొందెనోగాని, నేడు వెలవెలబోవుచున్న వట్టి దైన్యస్థితి యెంతటి కఠినహృదయునైనను, కరిగింపకమానదు. ఇకఓరుగల్లుదుర్గము ఇప్పటికిని చెక్కుచెదరకుండ మహా పర్వతవలయమువంటి మట్టికోటయు జీవనదివంటి అగడ్తయు అమట్టికోటలోపల బలవత్తరమగు రాతికోటయు దానిచుట్టు పరిఘమును, కోటలోని అపూర్వశిల్పముతో నలగారుచున్న పెక్కు దేవాలయములు శిలాద్వారబంధములు బొడ్డురాయియగు ఏకశిల దీనిపైనగల ఒకబురుజు దేవాలయము శిథిలమగు రాజమందిరము అఖండమగు బావులు అపూర్వమగు రాతితొట్లు రాతికోటయొక్క సింహద్వారములు రాతిగోడబురుజులు శిల్పచాతుర్యముగల విగ్రహాదులు మంటపములు వేదికలు మిగుల జీర్ణావస్థయందున్న ఖుష్మహలు ప్రాకారము వేంకటేశ్వరాలయములోని చిత్రస్తంభము శంభుని దేవాలయములోని నందులు, శాసనాదులు మున్నగునవి అనాటి ఆంధ్రసామ్రాజ్య వైభవమునకు, ఆంధ్రనగరు ప్రాశస్త్యమునకు ప్రబలదృష్టాంతములుగానున్నవి. నేటికిని నేలమట్టముగాక నిలిచియున్న యీ శిథిలవైభవమున, గాంచుచో మా ఆంధ్రసామ్రాజ్యము. మున్నొకప్పుడు యెంత వైభవముతో యెంతటి అపూర్వ శిల్పకళావిన్నాణముతో యెంతటి ధైర్యస్థైర్యముతో యెంతటి లక్ష్మీసంపన్నముతో యెంతటి సరస్వతి విలాసముతో ధనధాన్య సమృద్ధితో తులతూగి యుండెనోగదా! ఇంకెంతటి ప్రాభవము కాలగర్భమున దాగియున్నదో! ఇట్టిపవిత్రక్షేత్రమున ఇట్టివీరభూమియందు ఇట్టిఆంధ్రజాతికిచెందిన మనకు, ఆంధ్రపౌరుషము, ఆంధ్రుల పరాక్రమము, ఆంధ్రుల తేజము, ఆంధ్రకళాకౌశలము ఆంధ్రనారసత్వము నేడు విస్మృతిపథమున బడుచుండుట మిగుల సంతాపకరము "ఆంధ్రుడనునేను, నా భాష యాంధ్రభాష, ఆంధ్రదేశమునాది" అని తెలుపుచు ప్రత్యక్షోదయమును, ఇట్టి ఆంధ్రక్షేత్రమగు ఓరుగల్లును దర్శించి ఈశిథిలవైభవమును తలపోసి కృతార్థతనొందవలదా! వాఙ్మయమునకును శిల్పమునకును జాతికిని అమోఘమగు సేవయొనర్చిన ఈవీరభూమియందు ఆంధ్రసామ్రాజ్యము నకు రాజధానినగరమునై విలసిల్లిన ఓరుగల్లునందు శబ్దానుశాసన ఆంధ్రభాషానిలయమును హనుమకొండయందు రాజరాజ నరేంద్రాంధ్రభాషా నిలయమును చిరకాలము క్రిందట స్థాపింపబడి మాతృభాషాదేవికి సపర్యలుగావించుచుండుట విస్మృతియగుచున్న పూర్వప్రతిభను సంస్మరించుచున్నదనుటకు నాకు చాలసంతసమయ్యెను. మాతృసేవాపరాయణులగు శ్రీయుతులు రంగారావు వరదలాజులు వేంకట్రావు రామకోటేశ్వరరావు రాజేశ్వరరావు సత్యనారాయణగారల కార్యదక్షతవలనను ఉత్సాహమువలనను ఈసంస్థలు సుస్థిరములై నూతనోజ్జీవమును కలిగించుచున్నవనుట అతిశయోక్తిగాదు. శబ్దానుశాసనాంధ్రభాషానిలయము, స్వగృహము కలిగియున్నను గ్రంథ బాహుళ్యమునకును చదువరులసంఖ్యకును, అంతవిశ్రాంతిగలేదు. అప్పడబజారునందున్న లక్ష్మీసంపన్నుల భవనముల మేడలముందర ఈ సరస్వతీ భవనమింత సంకుచితముగ నుండుటెంతయేని కొరతయనవచ్చును" వలూరులో వైశ్యశిఖామణులగు శ్రీమాన్ గంగరాజు జమీందారుగారొక్కరే రు ౫౦ వేలు వెచ్చించి దివ్యసుందరభవనము నొకదానిని నిర్మించి హిందూయువజనసంఘ గ్రంథాలయమునకు దానముచేసియుండుట గాంచినచో ఈఓరుగల్లు వర్తకశిఖామణులు లక్ష్మీసంపన్నులు నిమ్మకేణీ నుండున్న ఈసరస్వతీ గృహము ఇంత సంకుచితముగనుండుట తమకు చిన్నతనమని భావించి దీనిని సర్వజనాకర్షణీయముగ దివ్య భవనముగ నొనర్ప సంకల్పించుట గౌరవనీయమగును. లక్ష్మీ గృహములతో పాటు ఈ సరస్వతీ గృహము కూడ దేదీప్యమానముగ వర్ధిల్లజేయుట ఈ వర్తక శిఖామణులు గమనింపవలసి యున్నది. ఎంతో కాలమునుంచి భవన నిర్మాణమునకై తపించుచున్న రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయమునకు నేటికి భవనము. దాదాపు సంపూర్తియగుట యెంతయేని సంతోషదాయకము, ఇక దీనికి మిగిలినపని కొద్ది. ఇందలి గ్రంథములు చాల శిథిలావస్థయందున్నవనియు, తగినాదాయము సమకూడుట లేదనియు తెలియుచున్నది. ఏ దేశములోనైనను ప్రజల జ్ఞానమును, బారదోలుటకు ప్రారంభదశయందు న్యాయవాదులే ముందంజవైచి ఇట్టి ప్రజాహితోద్యమముల నడుపుచుండుట గాంచుచున్నాము. భాండాగారమునకు స్థిరభవనము సమకూర్చినట్లే స్థిరవస్తువులూడ నేర్పరుచుటకు సకల విషయముల ప్రయత్నింపవలసి యున్నది. బుద్ధిమంతులు, వివేకధనులును ఇంతమంది న్యాయవాదులు విద్యాప్రియులును గలిగిన హనుమకొండయందలి గ్రంథాలయమునకు చందాలవల్ల తగిన ఆదాయము సమకూడుటలేదనినను, గ్రంథాలయము నిరాశ్రయస్థితియందున్నదనినను, మిగుల పరిహాసాస్పదముగుట నిక్కువము. ఇట్టి గ్రంథాలయములకు సర్వసమృద్ధిని సమకూర్చుచు భాషాభిమానియగు ప్రతి న్యాయవాదియు తమ యాదాయములో వెలకొక్క ఒక్కరూపాయైనను భాషాసేవకై వినియోగించుచో గ్రంథాలయములయొక్క ఆర్థిక కార్యక్రమములకెట్టియంతరాయమును కలుగకపోదు అప్పుడు శాశ్వత నిధికై వదాన్యుల నాశ్రయించుట ధర్మము. ౧౯౩౨లో నీ గ్రంథాలయమునకు వజ్రోత్సవ సంపూర్తియగు భవన ప్రవేశ మహోత్సవముతో బాటు రజతోత్సవము కూడ దివ్యముగ జరిపి ఆంధ్ర నగరకీర్తిని సంస్మరించు మహావకాశము శీఘ్రకాలములోనే ఆంధ్ర సోదరులకు లభించగలదు. హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము తర్వాత ఇదియే ద్వితీయస్థానము నాక్రమించుచున్నది. దీనిని కేంద్ర గ్రంథాలయముగ నేర్పరుచుట కెన్నియేని యవకాశములు గలవు. హనుమకొండ ఉద్యోగస్థుల కాటపట్టు. భాషాభిమానులగు న్యాయవాదులు పెక్కుండ్రుగలరు ఉస్మానియా కళాశాల, ట్రెయినింగ్ పాఠశాలలు మున్నగు విద్యాసంస్థలు గలవు. విద్యావంతులు విద్యాధికారులు ఆంధ్రవిద్యార్థి యువకులకావాసము తెలంగాణాకు ఇయ్య

సన్ లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

ప్రజాసేవ యందలి సాహస కథనము

కనడాలో [illegible] లో ఇన్కార్పొరేటు అయి [illegible] పని ప్రారంభించినది

[illegible] లోని అభివృద్ధి			[illegible] ఏండ్ల అభివృద్ధి
అమలులోనుండు అస్యూరెన్సులు	...	...	రు. [illegible]
చెల్లింపవలసిన మొత్త అస్యూరెన్సులు		...	,, [illegible]
మొత్తము ఆదాయము	...	...	,, [illegible]
మొత్తము వ్యయము	...	...	,, [illegible]
పాలసీదార్లకు డివిడెంటులాభములు ([illegible])	...	...	,, [illegible]
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు చేయబడిన లాభములు		...	[illegible]
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	[illegible]
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకు కలసి ..		...	[illegible]
స్పెటుస్ (౩౧ డిసెంబరు [illegible])	...	...	[illegible]
ఉన్న	...	...	[illegible]
[illegible] మొత్తముచే రక్షింపబడివారి కంత్య మున నియ్యబడును		...	రూ [illegible] లో పాలిసీదార్లకు డివిడెంటుగా అలాటుచేయబడినవి.

కంపెనీకి బొంబాయి కలకత్తా ఢక్కా లాహోరు లక్నో మద్రాసు కొలంబో, రంగూనులో ఆఫీసులుగలవు.

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును.

అన్ని వివరములకు:— ఏ. కె. హారవ్

చీఫు ఏజంటు 20[illegible] సుబ్రిక్ స్ట్రీటు సికిందాబాదు

న రాజధానిగా బరగుచున్నది. వదాన్యులగు శ్రీమంతులు ఆంధ్ర సంస్థానాధీశులు పలువురు న సమీపమున నున్నారు వీరందరి వితరణమువల్లను, త్యాగబుద్ధి వలనను ఇయ్యది కేంద్ర గ్రంథాలయముగ విరాజిల్లునట్లు ప్రయత్నములు సల్పవచ్చు. తత్సత్కార్యసిద్ధి కాగలదు. చాలాకాలమునుండి జీవనము బ్రిటిషు ప్రాంతమున నిడుకొని జీవితమును మన రాష్ట్రసేవకై సమర్పించుచున్న శతావధానులు శ్రీ శేషాద్రి రమణకవులలో నొకరగు, శ్రీమాన్ దూపాటి వెంకట రమణాచార్యులుగారిప్పుడు ఉస్మానియా కళాశాలయందాంధ్ర పండితులుగ నియోగింపబడినవారై తమ జీవితమును నిజాం రాష్ట్రమునకై ధారపోయ సంకల్పించుట హనుమకొండ వాసుల భాగ్యమని నిజాంరాష్ట్రాంధ్రుల సుకృతమని తలంచదగును. వీరు చిరకాలమునుండి పలుశ్రమలకోర్చి నిజాం రాష్ట్రమున ఆంధ్ర పరిశోధనోద్యమమును సాగించుచు సేకరించిన శాసన ప్రతిబింబములు, సంపాదించిన తాళపత్ర గ్రంథములు ముద్రితాముద్రిత గ్రంథములు యొసరించిన ప్రబోధములు చేసిన చేయుచున్న పర్యటన సంకల్పములు వెలువరించిన గ్రంథజాలములు వారికి నిజాం రాష్ట్రాంధ్రుల యెడగల గాఢాభిమానమును, భాషా వైదుష్యమును, విశదము చేయుచున్నవి. నిజాంరాష్ట్రాంధ్ర సోదరుల అభిమానించిరేని ఆంధ్ర ప్రభువులు ఆదరించిరేని వీరి కృషికి ఫలితముగ అచిరకాలమున నిజాం రాష్ట్రాంధ్ర కవి జీవితములు. నిజాం రాష్ట్రాంధ్ర వాఙ్మయ చరిత్రములు వెడలి యావదాంధ్ర దేశమునకు నిజాం రాష్ట్రాంధ్రదేశము శిరోభూషణమను గౌరవమును గాంచగలదు. ఇట్టి ఆంధ్ర సేవాపరాయణులకు యాకుం ధనగరు నివాసము ఉనికి పెన్నిధానముగ నగుట సంభావ్యముగ నున్నది. వీరిక్కడి ఆంధ్ర విద్యార్థి హృదయ క్షేత్రములందు నాటుచున్న సాహిత్య బీజములు, అచిరకాలమున ఆంధ్ర నవజీవన వికాసమునకు దోహదములు కాగలవనుటకు సందియములేదు. ఇక్కచోట వీరు లక్ష్మణరాయ పరిశోధక మండలికి ఒక ఉపసంఘ కార్యస్థానమును కాకతీయ గ్రంథమాలను నెలకొల్పి చేయుచున్న చారిత్రక పరిశోధనమునకును గ్రంథ సంపాదనమునకును, తోడ్పడవలసిన బాధ్యత యావదాంధ్ర మహాజనులపైనను భాషా పోషకులగు ఆంధ్ర సంస్థానాధీశులపైనను గలదు

నాలు కాలమునుండి శ్రీ ... కల శీతారామ శర్మగారు పత్రికలతో వెలువరించిన ఆంధ్రాభ్యుదయము, రాష్ట్రమున అమూల్యమగు సారస్వత సేవ గావించి యుండుట్లను, ... గిన ప్రభయమునకు ప్రజాభిమానము లేనందున ఆ పత్రిక ఆయుష్షు అంతరించుట మిగుల విచారకరము. తెలంగాణా భూభాగమునకు పత్రికలు లేకుండుట ప్రజా వికాసమున కెంతయేని లోపము. స్థానికులు ప్రోత్సహించి ప్రజా సహాయమును ఒసగి మరి యొక పత్రికను వెలువరింప జేసినచో ... సంపూర్ణముగ ... పడగలదు. నా ప్రజా రాష్ట్రమున సారస్వత పత్రిక లేని కొరంత ... శ్రీయుత ... శర్మగారు ... భాషా ... పత్రిక ... మండలి ... ఆంధ్ర ... భాషానిలయము ... ఆ పత్రి

మాతృసేవ సల్పుచు అనాటి ప్రతిభను నిలబెట్టుచుండుట ప్రశంసనీయము. రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము యొక్క రజతోత్సవము. ఆనాడు రాజ నరేంద్రుడు ఆంధ్ర భారతిని సత్కరించిన విధమున భాషాసేవకులకు యాత్రాస్థలమై సరస్వతీ సమారాధనమునకు నొప్పి కేంద్రగ్రంథాలయోద్యమమునకు ఆంధ్ర భాషా వికాసమునకును మార్గదర్శకమగును గాక. ఇట్టి యాంధ్రుల ప్రయత్నములు సఫలీకృతమగునట్లు భగవంతు డనుగ్రహించుగాక.

రెండు మహమ్మదీయ పక్షములకు జుమ్మా మసీదులో కొట్లాట

హైకోర్టు, సెషన్సుకోర్టులలో భిన్నాభిప్రాయములు

బొంబాయిలో షేకు మెమాను వీధిలో జుమ్మామసీదున్నది. కొత్త సంవత్సరమునకు అనుసీను డైరెక్టర్లను ఎన్నుకొనవలసియుండెను. ఇప్పుడు మసీదు విచారణ చేయువారికి ఖానుబహద్దూరు కత్రేగారు అగ్రస్థులు. నాగ డైరెక్టర్లను ఎన్నుకొనుటకు కొంతమంది సభ కూడవలసినదిగా ఆహ్వానించిరి. ఈసభను జరుపనందున అప్పటికు ఉత్తరువియ్యవలసినదని ... ఖిలాఫత్ పక్షపు మహమ్మదీయులు హైకోర్టుజడ్జిగారు మీర్జాగారిని గోరిరి. జడ్జిగారు అందుకు నిరాకరించిరి. కాబట్టి సభ ౹౦వ తేదీనాడు జరిగెను. ఖానుబహద్దూరు కత్రేపక్షపు మహమ్మదీయులొక కమిటీని ఖిలాఫత్ పక్షపు మహమ్మదీయులొక కమిటీని ఎన్నుకొనిరి. ఓటు వేయుచుండగా ఎవరో తగవు ప్రారంభించి ... పరిణమించెను. అంతలో ... స్టేషనునుండి పోలీసులు పిలువబడిరి. అంతటితో తగ్గెను. ఈలోగా ముగ్గురికి గాయములయ్యెను.

రెండుపక్షములవారు భిన్న సభలజేసి వేరు వేరు డైరెక్టర్లను ఎన్నుకొనిరి. అందులో ఏ ... డైరెక్టర్లుగానుండవలెనో నిర్ణయము కాలేదు. ఈవిషయము పరిష్కరింపబడుటకై హైకోర్టునకు పోవునని తెలియుచున్నది.

వివిధవార్తలు

కాళీపాదముఖర్జీ ... హత్యచేసినవాడు. ఉరిశిక్ష విధింపబడెను. హైకోర్టు అప్పీలులోకూడ నది ఖాయపరచెను. అతని భార్య లావణ్యదేవి ఉరిశిక్షను కరుణించి ... వేయుటకు గవర్నరుగారికి విన్నపమును పంపుకొనుచు అందుకు జవాబువచ్చువరకునగుట ... గారి ఉరిశిక్షను ఆపుదని ... అడిషనలు జిల్లామేజిస్ట్రీటుకు విన్నపించెను

శారదాచట్టమును మీరి ౧౦ యేండ్లబాలునకు ౯ యేండ్ల బాలికకు వివాహము చేసినందుకు వధూవరులను మరియొకరిని విచారించి చెరి ౫ నెలల కఠినశిక్ష విధింపబడినది

ఒక హిందూ స్త్రీ, భర్తతోటి చితిమీద సహగమనము చేయుటకు ఒప్పుకొనలేదు ఈయనందున, యింటిపై మీదనుండి క్రిందికిదూకి చచ్చెను.

బరోడా ఆర్యకన్యామహావిద్యాలయమునందలి యువతీమణులు కత్తులు బాకులతో సాముచేసి తమసామర్థ్యమును ప్రదర్శించిరి.

స్త్రీలును వ్యాయామములలో నేర్పుగడించి తొల్లింటి భారత నారీమణులవలె ప్రఖ్యాతిని నిలువబెట్టవలెనను హితోపదేశముతో ప్రదర్శనము ముగిసెను.

గురువాయూరుసమస్య.

గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనుల ప్రవేశమును కల్పింపవలసినదిగా నేడుచు మద్రాసునగరము వల్ల సుమారు ౬౦౦ మంది కేరళవిద్యార్థులు ఒకవిన్నపమును జామొరినుగారికి పంపుకొనిరి. వారిలో ౹౦ మందియువతీమణులు గలరు. తాము కేరళభవిష్యత్పౌరులమనియు అందువలన కేరళసంఘమునకు కళంకభూతమైన అస్పృశ్యతను హరిజనులకు దేవాలయప్రవేశమిచ్చుటచే తీసివేయవలసినదని ప్రార్థించుచు వ్రాయుచు ... సూచించిరి.

నెల్లూరుజిల్లాలోని హైదరాబాదులో డిసెంబరు ౧౯వ తేదీనాడు అస్పృశ్యతానివారణదినసందర్భమున ప్రభువు ... నాయుడులలో హరిజనులు విస్తరితోడుకొనుట ... బడెను. సమష్టివిందుకూడ జరిగెను.

అజ్మీరులో హరిజనులును బ్రాహ్మణులును కలిసి ... భుజించిరి

గురువయ్యూరు ప్రాంత ప్రజలకు దేవమతిమును బోధించుటకును దేవాలయప్రవేశమునుగూర్చి ప్రచారము చేయుచున్నవారికి సహాయము చేయుటకును ... మాజీ ప్రచారకులు కెంటునే పెళ్లవలెనని అంతర్జాతీయ ... ఆజ్ఞాపించిరి.

బర్మాచీలికసమస్య

—

బర్మా యిండియా నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రముగా నుండవలెనాయను సమస్య బర్మా రౌండు టేబిలుసభలో బయలుదేరెను. బ్రిటిషు ప్రధానమంత్రియగు మెక్డొనాల్డుగారు బర్మా ప్రజలే శాసనసభకు అధికముగా ఎన్నుకొనవలసిన వ్యక్తులవలన ఆప్రశ్న తీర్మానింపబడవలెనని సూచించిరి. అట్లే అప్పటినుండియు బర్మా చీలిపోవలెనను పక్షమువారు శక్తివంచనలేకుండ అనేక చోట్ల ఉపన్యాసములు చేసియు పత్రికల మూలమున ప్రచారములను సల్పియు తమతమ వాదములను ప్రజా సామాన్యముయొక్క హృదయముల కెక్కునట్లు బోధించిరి. తుదకు ఈమధ్యనే యెన్నికలు జరిగెను. బర్మా యిండియానుండి చీలకూడదను వారేగెల్చి ఎక్కువగా శాసనసభకు ఎన్నుకొనబడిరి. అయినను బ్రిటిషు ప్రభుత్వమువారు ఇదిమాత్రముచాలదు. బర్మా శాసన సభవారెట్లు తీర్మానించిన నట్లు అని, చెప్పసాగిరి. తుద్కా శాసన సభకూడ జరిగెను. బర్మా చీలకూడదు అనువారు ఉపపాదింపగోరిన తీర్మానముల నన్నింటిని శాసన సభాధ్యక్షుడు నిరాకరించెను. అంతట అ విభజనవాదులు అధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానమును ప్రతిపాదించిరి. తుదకు ఆ తీర్మానము నెగ్గెను, అధ్యక్షుడు తన పదవికి స్వస్తి చెప్పెను. మరల క్రొత్తగా ఒక యూరపీయ సభ్యుడు అధ్యక్షునిగా ఎన్నుకొనబడెను. పిమ్మట బర్మా చీలిక సమస్యపై వాదము జరిగెను. ఇరువక్షములవారును తమ యభిప్రాయము ... వివరించిరి అఖరుకు ఒక సవరణతో గూడిన అవిభజనపు తీర్మానము ఓటుకు పెట్టబడి అధిక సంఖ్యాకులచే నామోదింపబడెను.

దీని ప్రకారము బర్మా ఇండియా ఫెడరేషనులో చేరిన తర్వాత ఆ సంబంధము వలన తనకు నష్టము గలుగుచో బర్మా విడిపోవుటకు హక్కుండును. బర్మాకు స్వాతంత్ర్యయుత ప్రభుత్వమును బ్రిటిషువారు ఈయనిచో యిండియా ఫెడరేషనులో బర్మాను చేరనీయవలెను.

— —

కాలమాననివేదిక

౨౧-౩-౧౩౪౨ తో అంత్యమగువారము

ముఖ్యవిషయములు

శీతోష్ణస్థితి :—ఈవారమంతయు వర్షము లేకయే యుండెను.

పైరులు:—బీదరు ఎజామాబాదులలో కొన్నిచోట్ల చెఱకు కోయుట జరుగుచున్నది బీదరులో యింకను తోటలు వేయుచున్నారు మరత్వాడాలో కొన్నిచోట్ల ఖరీఫును కోయుచున్నారు. తెలింగనాలో కొన్ని చోట్ల అబీకోత పూర్తియగుచున్నది మరత్వాడాలో అక్కడక్కడ కోత యింకా జరుగుచున్నది రాబీ బాగా ఉన్నది

కొన్నిచోట్ల తాబీ వ్యవసాయము జరుగుతూ ఉన్నది. మరికొన్నిచోట్ల భూములు సిద్ధము చేయబడు చున్నవి

వ్యవసాయ సామగ్రి—త్రాగుటకు నీరును, మేతయు దొరకు చున్నవి బీదరు, నాందేడు ఉస్మానాబాదు, మెదకు మహబూబునగరు, నల్గొండ, ఎజామాబాదు, వరంగల్లు, కరీంనగరులలో అచ్చటచ్చట పశువులవ్యాధి ఎక్కువగాయున్నది

ధాన్యముల ధరలు ... సరాసరిలెక్కన

గోధుములు—	౧ హాలీ రూపాయకు	—౮౫౦ శేర్లు
బియ్యము —	,,	—౮౧౦ శేర్లు
జొన్నలు —	,,	—౨౭ శేర్లు

యం. యస్. యం. రైల్వేసమ్మె

—

యం. యస్. యం. రైల్వేలసమ్మెగియునని తలంపబడెను. కాని రైల్వేకంపెనీవారు తొలగించబడినవారికి రైల్వే ఏజెంటుకును జరిగిన యుత్తరప్రత్యుత్తరముల ప్రకారము రైల్వే ఏజెంటుగారు ... తొలగించవలసి వచ్చెను. ... పనిలోనేర్చుకొనుటవల్ల సమ్మె మరల ప్రారంభింపబడినది. పనివాండ్రు సమ్మెను పట్టుదలతో జరుపుచున్నారు. ... పనివాండ్రుకూడ సాయముచేయుచున్నారు. ... యం. యస్. యం. రైల్వేలే నుమారు ... సమ్మె జరుగుటకు పనివారలు దృఢనిశ్చయులైయున్నారు. ... ముండవలెనని ... వివిధస్థలములనుండి ద్రవ్యరూపమునను వస్తురూపమునను ధాన్యరూపమునను సహాయము విరివిగా చేయబడుచున్నది. ఈలోగా వాణిజ్యమంత్రియగు సర్ జోసఫ్ భోర్ గారు మద్రాసు వెళ్లియుండెగా యింతకుముందు సంధియుద్యమయుండెను ... ఖులు భోరుగారితో సమ్మెవిషయమై మాట్లాడి సమాధానమును కుదుర్చవలెనని జూచుచున్నారు. ఫలితమేమియు యింకను తెలియుటలేదు. రైల్వేకంపెనీవారు సమ్మెను ... చేయుచున్నారు.

—

ఖుబూలియతులు

అనుకూలముగుషరతులు

—

క్రొత్తపద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుట లేదు ఆలస్యముచేసిన దొరకనేరవు. ధర తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు

గోలకొండ పత్రిక
[illegible]
[illegible]

శాసనసభా సమావేశము

సభ్యుల ధర్మము

మన రాష్ట్రశాసన సభ ఈ యిప్పుడు [illegible] లలో జరుగు తేదినాడు కూడ కలదనియు, అప్పుడు అనాథశిశుసంరక్షక చట్టము, హిందూ వితంతూద్వాహచట్టము చర్చింపబడునని తెలియుచున్నది. ఈ సమావేశము [illegible] జరుగవలెను యిదివరకు [illegible] కొంత యాలస్యముగా జరుగుట తటస్థించినది. ఎన్నడు జరిగిననేమి? సమావేశకాలము సమీపించియున్నందున, ఈ సమావేశమున కొన్ని ముఖ్యములగు సాంఘిక విషయములు చర్చింపబడనున్నవి కనుక ప్రస్తుత శాసనసభాసభ్యులు ప్రత్యేక శ్రద్ధతోను వివేకముతోను వ్యవహరింపవలసిన కర్తవ్యమొకటి యున్నది.

మన శాసనసభయందు [illegible] హిందూ వితంతూద్వాహ చట్టమును గురించిన చర్చ [illegible] పరిష్కారమే యేర్పడలేదు. [illegible] మొదటినుండియు మేము ఈ చట్టము [illegible] వెంటనే ప్రభుత్వమువారు [illegible] చేయుచుంటిమి. ఎన్నివిధముల నాలోచించినను యీ ఆమోదన వెంటనే జరుగవలయునని నిర్ధారణ యేర్పడుచున్నది. [illegible] యీ నిర్ణయమునకు తగిన హేతువులన్నింటిని యిదివరకే వివరించి యుంటిమి. [illegible] మరల నడవెనము

వితంతు వివాహమునకు పూర్వాచార పరాయణులని తెలుచువారు కొందరు ఒప్పరు. [illegible] వితంతువివాహము దూషితకృత్యమని [illegible] శాస్త్రములలో [illegible] పూర్వాచార పరాయణులు [illegible] మంచి [illegible] వితంతువివాహము [illegible] పురుషులకు గాని స్త్రీలకు గాని [illegible] ఎవ్వరును. అయినను పురుషులకు మాత్రము ఇద్దరు భార్యలు కంటె మించిన భార్యలను కూడ నిచ్చుటకు సమ్మతించి, స్త్రీలకు——శైశవ ప్రథమభర్త చనిపోయిన తరువాత——నాటికష్టముండక [illegible] వివాహము చేసికొనుటకు సమ్మతించకయుండుట సరిగాదు. ప్రస్తుత [illegible] వితంతువులందరికిని [illegible] వివాహము కావలెనని చెప్పుటలేదు. [illegible] సని మాత్రమే [illegible]

అవివేకంతువివాహము కొందరు [illegible] పూర్వాచార పరాయణులకు [illegible] జనించుట సహజము. వితంతువివాహము [illegible] యొప్పుకొనబడి కొంతకాలము [illegible] మరల [illegible] దూషించ [illegible]. ఎట్లన, వీరిక నిజమా [illegible] శాస్త్రముగాను ప్రమాణము, నుడి [illegible] సంప్రదాయము. శాస్త్రము సంప్రదాయమునకు సహాయభూతముగ నుండవలెనేకాని [illegible] అని వీరి తలంపు. [illegible] ధర్మమని [illegible] ప్రశ్నకు ధర్మమందు [illegible] ప్రతి [illegible] వీరి [illegible] ద్వార [illegible] ఒక పరిస్థితిని సంప్రదాయ [illegible] నన్నంతకాలము వీరు దానిని [illegible], అందువల్ల మన శాసనసభ్యులు [illegible] వివాహము [illegible] చేయుటకు [illegible] ప్రస్తుత [illegible] చట్టమునకు [illegible] యత్నించవలయును.

కొందరు వితంతూద్వాహమునకు ఒప్పుకొనుచు ప్రస్తుత చర్చనీయమగు చట్టమునందున్న యొక ముఖ్యాంశమును నిరాకరించుచున్నారు. పునర్వివాహము అయిన [illegible] శిశువులకు [illegible] వివాహముగా [illegible] స్త్రీయొక్క ఆస్తి [illegible] హక్కు [illegible] చట్టము ఒప్పుకొనుచున్నది. ఇదిమాత్రము పనికిరాదని వారు వాదించెదరు. ఈ భాగము [illegible], వితంతూద్వాహము [illegible] యొప్పుకొనబడినట్లు గాదు; వితంతూద్వాహము జరిగినను దానివలన [illegible], కాబట్టి వితంతువుకు [illegible] వితంతువు యొక్క ఆస్తిని అనుభవించు హక్కు తప్పక యుండవలెను. దానితో [illegible] వితంతువుల ఆస్తులను నిర్దయముగా కఠిన హృదయులై ఆక్రమించుటకు దుష్టాలోచన [illegible] పూర్వాచార పరాయణులకు సిగ్గువచ్చును.

[illegible] విషయములలో ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనగూడదని కొందరు వాదించియుండిరి. ఒకరి ఆస్తి ఒకరికి చెందుటకు హక్కుండవలెనా కూడదాయను ప్రశ్నను నిర్ణయించుట మత విషయమని చెప్పలేము. ప్రస్తుతపు హిందూ [illegible] విషయమున [illegible] యున్నవి. కావున ఈ చట్టమును [illegible] చేయుటకు ప్రభుత్వమునకు అధికారము లేకపోలేదు. [illegible] ఈ వాదోపవాదముల [illegible] జరిగినవే. [illegible] ఈ చట్టము వెంటనే ఆమోదింపబడవలెనని [illegible] మన శాసనసభ్యులు [illegible] నామో [illegible] ధర్మమును నిర్వర్తించెదరని నమ్ముచున్నాము.

అనాథ శిశుసంరక్షక చట్టము కూడ [illegible] ఆమోదింపబడవలెను [illegible] లోకమంతయు [illegible] చట్టము నామోదించియుండ హిందూ [illegible] లలో [illegible] సంస్థానమును [illegible] సంస్థానము ఆ చట్టము [illegible] నాగరికతకు [illegible] అనాథ శిశువులు [illegible]

ధరు [illegible] సభా సభ్యులందరు [illegible] గాక.

—

శ్రీరాజ బహద్దర్ కొత్వాలు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారికి

[illegible] సంస్థానము సమర్పించిన

స్వాగత పత్రిక

30-12-32

—

ఉ. స్వాగతమయ్య నీకు కృప
చంద్రమ! శ్రీయుత రామరెడ్డి! సు
స్వాగతమయ్య సత్కృపా
భాగ్యము పంచిన పారిజాతమా!
స్వాగతమయ్య దీనజన
బాంధవ మిత్రకల్పకంబ! మా
స్వాగత మందుకొమ్మ [illegible]
[illegible] మమ్మేలుకొనుమా!

మ. అహా! వేంకటరామరెడ్డి! సదయా
త్మా! మేము నీరాకకై
[illegible] శశికై చకోరకము
[illegible] వేచు రీ
తి, నిరీక్షించుచు నున్నవార [illegible]
[illegible] కాంక్షయు
[illegible]; రమేశుడిచ్చు శుభముల్
నీకెప్డు దీర్ఘాయువుల్.

ఉ. నీదు మహోపకారము
నీ బుజుమార్గ ప్రవృత్తులు
నీదు వదాన్యతల్ విమల
నీతికి నాకరమైన జ్ఞానముల్
నీదు సుశీలవర్తనము
నీ సగ స్నేహము దీ ప్రభావముల్
నీదు దయా పరత్వమును
నిర్మల తత్వము వర్ణనీయముల్.

మ. ఎన్నో సంఘము లుద్ధరించుటకునై
[illegible] భావంబుతో
[illegible] భాగ్యరాసులను
[illegible] యత్నించి నా
[illegible] వేయువుగదా
వీక్షించదే లోకమో
యన్నా! యెంచగనేరి శక్యమగు
నీ యౌదార్య మిత్రాళిలో.

విజయ భాగ్యము [illegible] పేరుగాంచు
నిన్ను వరించు [illegible]
[illegible] సమంచ
రత్నమాలగొమ్ము వేంకటరామరెడ్డి

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

సహకారము


వస్తువులను తయారుచేయువానికిని వాటి ననుభవించువానికిని సహకారము హెచ్చవలసిన యవసరము ఎక్కువగా యున్నది. ముఖ్యముగా ఖర్చులను ధరలను వీలైనంత తక్కువచేయవలసిన యీ కష్టకాలమందు అట్టిది మరింత యవసరము.

ఈ సమస్యను ఆలోచించి, యెడ్సు వస్త్రములను తయారుచేయువారు ఇపుడు ఒకపద్ధతి నేర్పరచినారు. దీనివలన వారు ఇండియాలో వివిధ స్థలములలో తమ సొంత చిల్లర దుకాణములను స్థాపించి కొను వారితో మునుపటికన్న ఎక్కువ దగ్గఱ సంబంధమును కల్పించుకొనుచున్నారు.

దీని ఫలితమేమి? ఇప్పుడు హైదరాబాదులో ఎంత నాణెమైన గుడ్డలు కావలసిన అంత నాణెమైనవి దొరకును అవి నేరుగా యంత్రశాలలనుండియే వచ్చును. నీకోరికకును, నీ అవసరములకును అవి చక్కగా సరిపోవును. వాటిధరలు, అవి మధ్యవ్యాపారముచేయువారి వలన పొందబడినప్పటికంటె ఎంతో తక్కువగా యున్నవి.

ఇక్కడ కొన్ని సాటిలేని విలువగల వస్తువులను దెల్పుచున్నాము.

(ధరలు హాలీ సిక్కాలో)





కోటుగుడ్డలు

అన్నిరకముల సరకులు. పలువిధముల రంగులు మాదిరిలు. చాలకాలము పనిచేయును. అవి చక్కగా సరిపోవును. హాయిగానుండును. ఉతికినను రంగుపోదు. [illegible] గజము [illegible] పైన అమ్ముచున్నారు. అయినను మేము [illegible] అణాలకే యిచ్చుచున్నాము.

షర్టుగుడ్డలు

క్రొత్త రకములలో అందమైన రకము. నీ కేలువంటిది కావలె నన్న అటువంటిది దొరకును. గజమునకు [illegible] నుండి. ఇటువంటివెల మరియెక్కడ దొరకదు.





తువాలలు

రమ్యమైన రంగులు టర్కిషు టవెలింగ్. గజము [illegible] రంగులు కలవు. రెండింటి అంచులుగల [illegible] తెల్లహాకబ్యాక్ టవలులు డజను [illegible]

ఎంబ్రాయిడర్డ్ చేతిగుడ్డలు

అతిరమ్యమైన అల్లిక కుట్టుపనులు గలవి. ఒక్కొక్కటి [illegible] నుండి మాత్రమే. సాటిలేని తులతూగు చేతిగుడ్డలు డజను [illegible]



EDSU Fabrics

యెడ్సువస్త్రములు అల్లాఉద్దీను బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

అలహాబాదు తీర్మానములు

ముస్లిం లీగు, భారతముస్లిం కాన్ఫరెన్సు, జమయతులులే మాసభలు విరోధమును చూపుట

అలహాబాదులో సఖ్య సభ ఏమగునో, అభిమాన ఒడంబడిక కుదురక పోవునేమోయని లక్నోలో సర్వపక్ష మహాసభ జరిగి అచటినుండి ప్రతినిధులు అలహాబాదు పోయినప్పటినుండి భయముగా నుండెను. అయినను తుదకు ప్రజానుగ్రహము వలన సంపూర్ణమైన యొడంబడిక ముఖ్యమైన విషయము లన్నింటియందును కుదిరెను. ఈవిషయమును పండిత మాలవ్యాగారు ప్రకటించిరి.

సభోపసంఘమువారు క్రింది విషయము లను శిఫారసు చేసిరి. ఇండియా ప్రభుత్వము వారికి పక్షపాతము లేక దేశసంపదను కాపాడునట్టి పరిపూర్ణ ప్రభుత్వమునకును ఉండు అధికారము లుండవలెను. ఆప్రభుత్వము వారు ఇండియా ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యత గలిగియుండవలెను. అట్లు ప్రజలకు జవాబు చెప్పు బాధ్యతగల యిండియా ప్రభుత్వమునకు దేశ సంరక్షణమందును, విదేశ వ్యవహారములయందును, దేశ వ్యవహారములయందును సర్వాధికారము లుండవలయును. నియమములు, కట్టుబాట్లు యిండియా ప్రజల యోగక్షేమమునకు ఏమాత్రము దూరములు కావని బుజావు చేయబడినచో అప్పుడవి అంగీకరింప బడవచ్చును.

అటువంటి యిండియాలో నుండు రాష్ట్రములు స్వతంత్రములుగా నుండును. అందుండు శాసనసభలకు అచటిసర్కారు వారు జవాబు చెప్పవలసిన బాధ్యత కలిగియుందురు. ఇండియా ప్రభుత్వము వారికిని రాష్ట్ర ప్రభుత్వము వారికిని ఉండవలసిన పనులు, అధికారములు, వారిద్దరికి పనులను అధికారములు. వారిద్దరికి పనులను అధికారములను పంచిన తరువాత మిగల క్రొత్తగా వచ్చునటువంటి పనులు అధికారములు ఎవరికి ఉండవలయును అను విషయమును విచారించి నిర్ణయించుటకు ఒక చిన్న సభ నేర్పాటుచేసెను.

ప్రజాపాలనము శాసనముయొక్క సమదృష్టితో చూచుటయు ప్రతిపౌరుని పౌరధనరక్షణ విషయమున ప్రభుత్వము వారు శ్రద్ధవహింప వలయును. పల్లెపట్టణములు అన్నింటిలోనికి ప్రతిపౌరునికి ప్రవేశ ముండవలయును. ఒక విషయము నకు రెండు విధములగు శాసనము ఉండకూడదు. దేశ కాంక్షి, దేశీయ వ్యాపారములను బట్టి ఉత్తరదిశ సంతతివారు అంతరాత్మ విషయములందును, మతాచారములందును, జ్ఞానసంగ్రహ విషయములందును ప్రతివానికి స్వాతంత్ర్య ముండవలయును. ధర్మసంస్థలను మతసంస్థలను జ్ఞానసంస్థలను విచారించుటకు అల్పసంఖ్యాకుల కందరికి సమాధికార ముండును. కనుకనే వ్యక్తులు ప్రతిరక్షణకై ఆయుధముల ధరించుట కందరికి అధికార ముండవలయును. శిక్కులు కృపాణములను ధరింపవచ్చును. కేంద్ర ప్రభుత్వమువారు హిందూస్థానీ భాషను రాజభాషగా వాడవలెను.

కేంద్రశాసన సభలో మొదట భాగమందు ౩౦౦ స్థానములుండును. అందులో ముసల్మానులకు ౯౬, శిక్కులకు ౧౪, యిండియా క్రిస్టియనులకు ౯, ఆంగ్లో యిండియనులకు ౧౨.

బెంగాలు విషయము పరిష్కారము కావలెనని సఖ్య సభవారొక్కరు సభ్యులు యిప్పుడు బెంగాలులోనే వుండి అచట హిందువులతోను మహమ్మదీయులతోను సంభాషించు చున్నారు.

ఈలోపల భారత ముస్లిం కాన్ఫరెన్సువారును, ముస్లిం లీగువారును, జమయతులులేమావారును ఒక కోట కొందరు కూడి అలహాబాదు తీర్మానములు మహమ్మదీయులకు నచ్చవనియు, బ్రిటిషు ప్రభుత్వమువారు గావించిన పరిష్కారమే మేలనియు తీర్మానములు చేసినారు. ఇందులో తమాషా యేమనగా కలకత్తాలో మహమ్మదాలీ పార్కులో భారత ముస్లిము కాన్ఫరెన్సువారు సభ చేయునప్పుడు పెక్కండ్ర మంది మహమ్మదీయులు ఊరేగింపులో వచ్చి సభలోకి బాగోగాగా విరోధింప బడిరి. బలాత్కారముగా సభ నెరింపవలెనని ప్రయత్నించినారు. ఆగలాటలో చెదరగొట్టబడిన వారందరు తరువాత గూడి సభచేసి ముస్లిం కాన్ఫరెన్సు సభ్యుల కారణము నిరాకరించిరి. అట్లే ముస్లిం లీగువారి యుద్ధ్యాయము ముసల్మానులలో ఎక్కువమంది సమ్మతించినది కాదని, నాటికి ౧౦ మందిగూడా మహమ్మదీయులు అలహాబాదు లక్నోలలో పర్యటించిరి. మౌలానా షౌకతలీ ప్రభృతులు ఐక్యతను కోరుచున్నారు. కాని బాలగంగాధరతిలకు మౌలానా మహమ్మదాలీ మొదలగువారు ముస్లింలీగుకు నాయకులుగా నున్నారు.

—

స్థానిక వార్తలు

జామరిసుగారికి మనవి

ఇవుడాచరణయందున్న అస్పృశ్యతాచారము కంటె వేఱగు నిజమైన అస్పృశ్యతను తెలిసికొని దేవాలయప్రవేశముల ప్రార్థించుటకు వచ్చు ప్రతివారికిని తెరువవలెనని యొకవిన్నపము హైదరాబాదు సంస్కృత్యసంఘమువారు గురువాయూరు దేవాలయ ధర్మకర్తయగు జామొరిన్ గారికి పంపినారు. ఆవిన్నపముయొక్క ఒకప్రతి గాంధిమహాత్మునికి పంపబడినది.

—

౬ నెలల కఠినశిక్ష

౧౯౩౨ అక్టోబరు ౨౮ వ తేదినాడు సికింద్రాబాదు రైల్వే టెలిగ్రాఫు ఆఫీసులో సిగ్నలరుగా పనిచేయుచున్న ఇన్నిసు అనువాడు రాత్రి ౭ గంటలకు పని పూర్తిచేసికొని యింటికి పోవుచుండెను. అప్పుడు దోవలో, ముందుసిగ్నలరుగానుండిన ధర్మల్ రావు అనువాడు రైల్వే టెలిగ్రాఫుఆఫీసులోనే మంత్రోతుగానున్న శంభుఅను వానితోగూడ అడ్డము వచ్చిరి. ధర్మల్ రావు ఇన్నిసమ్మ నోటిని అదిమిపెట్టి క్రింద పడవేసెను. అందువల్ల ఆమెకు కొద్దిగాయము తగిలెను. ధర్మల్ రావు ఆమెచేతిలోని సంచిని తీసికొనిపరుగెత్తి పోయెను. ఆరాత్రే ఆమె రైల్వేపోలీసులకు జరిగినవృత్తమును తెలిపెను. మఱునాడు పోలీసులు శంభుని అరెస్టుచేసిరి. శంభువు అంతయు జరిగినదిజరిగినట్లు ఒప్పుకొనెను. ధర్మల్ రావును కూడ అరెస్టుచేసి ఇన్నిసమ్మ సంచిని రాబట్టుకొనిరి. ఇనిసమ్మ సంచిని తవదిగా గుర్తుపట్టెను.

మొదటితరగతి మేజస్ట్రేటు, అన్సారిసుగారు కేసు విచారించి డిశంబరు ౧౯ వ తేదినాడు తీర్పుచెప్పిరి నిందితుడిద్దరికిని చెరి ౬ నెలలు కఠినశిక్ష విధింపబడెను.

కేసువిచారించునప్పుడు ధర్మల్ రావు ఒకపొడుగాటి స్టేట్మెంటు ఇచ్చెను. అందులో తానెన్నడు ఇన్నిసమ్మను ఎదిరింపలేదనియు, ఆమె తనవద్దకు వచ్చి మాట్లాడుచుండినదనియు సంచిమాత్రము ఊడదీసికొంటిననియు ౧౫౦ సంవత్సరముల క్రిందట ఇన్నిసమ్మయు తానున్ను ఒకచే ఆఫీసులో పనిచేయుచుంటిమనియు, ఆమెకు అప్పుడప్పుడు పండ్లు పంపుచూ ఒకప్పుడు ౩౦ రూపాయలనుకూడ పంపియుంటిననియు అంతేగాక ఒకనాడు తామిద్దరముకలిసి మోటారుకారులో గండిపేటకు పోయియుంటిమనియు చెప్పెను.

—

ప్రత్యేక దైనిక ప్లేగునివేదిక

హైదరాబాదు

హైదరాబాదు నగరమున ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని క్రిందయిచ్చియుండు తేదుల అర్ధరాత్రులవరకు కలిసినంతమట్టుకు, నగరము, చదర్ఘాటు పరిహద్దుగ్రామములు సైన్యప్రదేశము, రెసిడెన్సీ, సర్కారువారియారోగ్యశిబిరములు— పేటిలో ప్లేగుతగిలినవారియొక్కయు ప్లేగువల్ల చచ్చినవారియొక్కయు మొత్తము.

తేది	ప్లేగుతగిలినవారు	చచ్చినవారు
౨౫-౧౨-౧౯౩౨	౫౩౮	౩౨౬
౨౬-౧౨-౧౯౩౨	౫౮౫	౩౩౯
౨౭-౧౨-౧౯౩౨	౫౫౫	౩౮౫
౨౮-౧౨-౧౯౩౨	౫౬౧	౩౫౮
౨౯-౧౨-౧౯౩౨	౫౫౭	౩౬౮
౩౦-౧౨-౧౯౩౨	౬౦౫	౩౬౭
౩౧-౧౨-౧౯౩౨	౬౨౨	౩౭౨

—

R... ...5

Reg No M 2185

STAMP

Printed and published by G. Rama Krishna Reddy at the Golkonda Power Press, ... Ed'tor K Balakrishna